# విధి వంచిత

## రమాదేవి జాస్తి

తలుపుమీద 'దబదబ' బాదిన చప్పుడైంది.

తల దువ్వుకుంటున్న సంపూర్ణ చేతిలో దువ్వెనతో అలానేవచ్చి తలుపు తీసింది. ఒక్కసారి 'బ్రాందీ' వాసన గుప్పుమంది. వచ్చింది రాఘవకాదు. "ఎవరు కావాలి?" సంపూర్ణముందు వేసుకున్న జడ అల్లుకుంటూ అడిగింది. "ఈ ఇంట్లో ఓ అమ్మాయివుంది. ఆమెకావాలి" అతను బాగా త్రాగివున్నా సవ్యంగానే మాట్లాడుతున్నాడు.

"ఈ ఇంట్లోవుండే అమ్మాయిని నేనొక్కదాన్నే. మా వారు బజారు వెళ్ళారు" అతని వైపు ఆశ్చర్యంగా చూస్తూ జవాబిచ్చింది, సంపూర్ణ.

అతను మరో ఇంటికి వెళ్ళబోయి పొరపాటున ఇటు వచ్చేడేమో అనుకుంది.

"ఈ ఇంట్లో వుండేది "సంపూర్ణ" అని రాఘవ చెప్పేడు. రాఘవకి నేను డబ్బిచ్చేను సంపూర్ణ కోసం" అతను నిర్భయంగా చెప్తున్నాడు.

సంపూర్ణ అవాక్కయింది. ఏమిటితను మాట్లాడేది? అది నిజమా? నిజం కాకపోతే అంత ధైర్యంగా వచ్చి తలుపెందుకు కొడతాడు? చివరికి రాఘవ తననిలా....? ఆ పైన ఆలోచించలేక పోయింది సంపూర్ణ.

కొండ తిరిగి తలమీద పడుతున్నట్లు, రక్తం సలసలా మరిగి ఆవిరైపోతున్నట్లు, తలలోని నరాలన్నీ ఎవరో చేతుల్తో నొక్కేస్తున్నట్లు-ఏవిటి అయిపోతుంది సంపూర్ణకి.

"నేనే సంపూర్ణని. కాని నేనలాంటి దాన్ని కాదు" సంపూర్ణ గొంతు పెగుల్చుకుని హీన స్వరంతో అంది. మరు నిముషం కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగేయి. దోసిట్లో ముఖం దాచుకుంది.

"మిమ్మల్ని బలవంతం చెయ్యాల్సిన అవసరం నాకు లేదు. రాఘవ మాటలు నమ్మి ముందుగా డబ్బిచ్చాను. చేతిలో డబ్బుండాలే కాని మీరు కాకపోతే ఇంకొకరు. మిమ్మల్ని బాధపెట్టి నట్లున్నాను సారీ" అతను గబగబ అడుగు లేసుకుంటూ వెళ్ళిపోయేడు.

సంపూర్ణ తలుపులు మూసేసి మంచం మీద వాలిపోయింది. అంతవరకూ బిగబట్టుకున్న దుఃఖం ఉప్పెనలా ముంచుకు వచ్చింది. పెద్ద గండం తప్పిపోయినట్లుంది. ఎక్కడ పుట్టింది తను? ఎలా పెరిగింది? చివరికిలా తన జీవితం చీకటి మెట్ల మీదుగా జారి ఏ అగాధంలోకి పడబోతోంది? భయంతో సంపూర్ణ గుండెలు ఎగిరెగిరి పడుతున్నాయ్. నీళ్ళు నిండిన కళ్ళకు భవిష్యత్తు అంధకారంగా, అగమ్యగోచరంగా కన్పిస్తోంది.

సంపూర్ణ కళ్ళుమూసుకుంది. రాలిన ముత్యాల్లా టపటపమంటూ చేతిమీద పడినయ్ కన్నీళ్ళు. తన జీవితమిలా కావటానికి కారకులు ఎవరు? తనా? సుదర్శనమా? రాఘవా? లేక భగవంతుడా?

సంపూర్ణ ఆలోచిస్తోంది.

* * *

★ గదిలో పెట్టి తలుపులుమూసి కర్ర పట్టుకొని దండించబోతే పిల్లి అయినా పులిలా మీద బడుతుందంటారు. మరి మనుషులు మాత్రం ఎందు కూరుకొంటారు. కడుపు మండినప్పుడు ఎవరైనా అంతే! ఎక్కడలేని బలం వచ్చేస్తుంది వారికి! ★

ఎస్. ఎస్. సి పాసైన సంపూర్ణని కాలేజీలో చేర్పించటానికి తండ్రి రామ్మూర్తి చాలా ఆలోచించేడు, ఇంకా చదివి స్తే ఇంకా ఎక్కువ చదివిన వాడిని తేవల్సి వస్తుంది, తన శక్తికి మించిన పని అవుతుందేమో నని. కాని సంపూర్ణ వినలేదు. పట్టుపట్టి ఇంటర్‌లో చేరింది. రామ్మూర్తిది మధ్య తరగతి సంసారం. సంపూర్ణ తర్వాత మరో ఆడపిల్ల, మగపిల్లవాడూ వున్నారు.

సంపూర్ణ ఇంటర్ సెకండియర్‌లోకి ప్రవేశించాక పెళ్ళి సంబంధం వచ్చింది. పనిమీద ఆ వూరు వచ్చిన సుదర్శనం కాలేజీనుండి వెళ్తున్న సంపూర్ణని చూసి ఆ తర్వాత వివరాలు తెల్సుకుని ఆ అమ్మాయిని తప్ప మరెవర్నీ చేసుకోనని మొండికెత్తేడు. దానితో సుదర్శనం తండ్రి స్వయంగా వచ్చి అడిగేడు రామ్మూర్తిని.

సుదర్శనం ఎమ్. టెక్ పాసై వెయ్యి రూపాయల జీతం సంపాదిస్తున్నాడు. తండ్రి కూడా పేరున్న కంపెనీలో జనరల్ మేనేజర్. బాగా కలిగిన కుటుంబం.

రామ్మూర్తికి, అతని భార్యకి కలయో? వైష్ణవమాయో? అన్పించింది. మామూలుగా నైతే యాభై వేలు పోసినా అంత గొప్ప సంబంధం సంపూర్ణకు తాము తీసుకు రాలేరు. అదృష్టం సంపూర్ణను వెతుక్కుంటూ వచ్చి తలుపు తడుతోంది, ఉబ్బి తబ్బిబ్బయిపోయేరు. సంపూర్ణ మొదట్లో 'పెళ్ళివద్దు. చదువు కుంటాను. అని మొరాయించినా సుదర్శనం ఫోటో చూసేక మళ్ళీ మాట్లాడలేదు. అందము ఐశ్వర్యం, చదువు అన్నీ వున్న సుదర్శనం తనని కోరి పెళ్ళాడటం సంపూర్ణకి వింతగాను, గర్వంగాను అన్పించింది.

శ్రావణ మాసంలో సంపూర్ణ పెళ్ళి జరిగిపోయింది. తననేమీ కట్నం అడగలేదని రామ్మూర్తి శక్తికి మించి ఖర్చుపెట్టి వైభవంగా వియ్యంకుడి తాహతుకి తగినట్లుగానే చేసేడు పెళ్ళి. అప్పు అయినా అతటికి బాధ న్పించలేదు. వచ్చిన వాళ్ళంతా చక్కని జోడీ, అని మెచ్చుకున్నారు. సాటి ఆడపిల్లలు సంపూర్ణ అదృష్టానికి ఈర్ష్యపడ్డారు.

సుదర్శనం పెళ్ళయిన వెంటనే సంపూర్ణని తీసుకెళ్ళి పోతాననలేదు. ఇంటర్ పూర్తి చేయించమన్నాడు. పరీక్షలయ్యేవరకూ 'శోభనం' వాయిదాపడింది అతని కోరికమీదే.


సంపూర్ణ మళ్ళీ కాలేజీకి వెళ్ళటం ప్రారంభించింది కాని మునుపటిలా దృష్టి చదువు మీదకు పోవటంలేదు. ఫ్రెండ్స్ వేసే చిలిపి ప్రశ్నలూ, చేసే వేళాకోళాలు సంపూర్ణకి సిగ్గు కలిగించేవి, ప్రేమఘట్టాలు పుస్తకాల్లో చదువుతున్నా, సినిమాల్లో చూస్తున్నా సంపూర్ణకి సుదర్శనమే గుర్తుకొచ్చేవాడు. తామిద్దర్నీ అలా వూహించుకుని కలల్లో తేలిపోయేది. ఇంకా చదివి తను ఉద్యోగాలు చెయ్యాలా? ఊళ్ళు ఏలాలా? పుస్తకంలో భర్త ఫోటో పెట్టుకుని గంటలు తరబడీ చూస్తూ కూర్చునేది.

ఎలాగైతేనేం రోజులు సంవత్సరాల్లా గడిచి ఆ పరీక్షలు కాస్తా అయిపోయినయ్. సంపూర్ణ హాయిగా నిట్టూర్చింది. రామ్మూర్తి అల్లుడిని పంపమని వియ్యంకుడికి ఉత్తరం వ్రాసేడు. తిరుగు టపాలో సుదర్శనమే వచ్చేడు.

సంపూర్ణ ఎదురు చూసిన ఘడియ రానే వచ్చింది. సుదర్శనం కోరికమీద చాలా సింపుల్‌గా జరిగేయి ఏర్పాట్లు.

తెల్లని జరీచీరతో, తలనిండా మల్లెపూలతో, చేతిలో పాల గ్లాసుతో, మోయలేని సిగ్గు బరువుతో సన్నజాజి మొగ్గలా గదిలోకి అడుగు పెట్టిన సంపూర్ణకి టేబులో దగ్గర దీక్షగా చదువుకుంటున్న సుదర్శనం కన్పించేడు. సైడ్ పోజ్‌లో అతని ముఖం చక్కగా తీర్చి దిద్దినట్లు కన్పిస్తోంది. సంపూర్ణ గదిలోకి వచ్చింది గమనించలేతను.

అయిదు నిముషాలు చూసి అతను తల త్రిప్పక పోవటంతో నెమ్మదిగా అతని ప్రక్కకు వెళ్ళి పాలగ్లాసు టేబుల్ మీదపెట్టింది. 'గుప్పు' మన్న మల్లెల వాసనకి సుదర్శనం తలెత్తేడు. తలొంచుకుని నిలబడివున్న సంపూర్ణ కన్పించింది. పాలగ్లాసు తీసుకుని ఖాళీచేసి టేబుల్



మీద పెట్టూ "నువ్వు వెళ్ళిపడుకో సంపూర్ణా. నేను కాస్సేపు చదువుకోవాలి" అన్నాడు సుదర్శనం.

ఎంతో కాలం నుండీ సంసారం చేస్తూన్న వాడిలా అన్న అతని మాటలు విని సంపూర్ణకి బిందెడు చన్నీళ్లు నెత్తిమీద దిమ్మరించినట్లు అన్పించింది. తనూహించుకున్న దానికీ వాస్తవానికీ పొత్తు కుదరక తీవ్రమైన ఆశాభంగం కలిగింది సంపూర్ణకి. మౌనంగా వెళ్లి మంచం మీద ఓ చివరగా గోడవైపు తిరిగి పడుకుంది. కళ్లు మూసుకున్నా చెవులు మాత్రం సుదర్శనం అడుగుల సవ్వడికోసం ఎదురు చూస్తున్నాయ్, ఆశగా.

సంపూర్ణ పన్నెండు గంటలవరకూ మెలకువగానేవుంది: సుదర్శనం గదిలో మరో ప్రాణి లేనట్లు నిశ్చలంగా చదువుకుంటుంటే ఒళ్ళు మండిపోయింది సంపూర్ణకి. వెళ్లి చేతిలో పుస్తకం లాగేసి, లైటు తీసేద్దామా? అన్పించింది కాని క్రొత్తబిడియం ఆ కోరికకు కళ్లెం వేసేయి.

ఆలోచనలోనే సంపూర్ణ నిద్రలోకి జారిపోయింది. సుదర్శనం ఎప్పుడు వచ్చి పడుకుందీ తెలియదు. ప్రొద్దున్న నిద్రలేచేసరికి మంచానికి రెండో వైపున నిద్రపోతున్న సుదర్శనం కన్పించేడు. అందమైన అతని ముఖం చూస్తూ నిలబడి పోయింది సంపూర్ణ. మన

సంతా గర్వంతో నిండిపోయింది, "ఈ వ్యక్తి నా భర్త" అనుకుంటుంటే గబుక్కున వంగి అతని నుదుట సుతారంగా పెదవు లాన్చింది.

నలగని మల్లెలు నిరర్థకంగా వాడిపోయినయ్. నలగని సంపూర్ణ గదిలోకి ఎలా వచ్చిందో అలానే 'సన్నజాజి మొగ్గ' లాగానే వెళ్ళిపోయింది నిరుత్సాహంతో, గదిలో నుండి!

మర్నాడే సుదర్శనం సెలవు లేదని వెళ్ళిపోయేడు. ఆ తర్వాత మంచి రోజు చూసి రామ్మూర్తి కూతురికి సారెతో అత్తవారింటికి పంపేడు.

మొదటి ఆశాభంగాన్ని మనసులో నుండి చెరిపేసుకునికోటి ఆశల్తో; కోర్కెల్తో అత్తింట అడుగు పెట్టింది సంపూర్ణ.

* * *

లంకంత మేడలో ఎవరి రూమ్స్ వాళ్ళకే వున్నాయ్. సంపూర్ణ ఏ పనీ చెయ్యనవసరం లేదు. వంటకి ఒక మనిషి, బజారు పన్లకో నౌకరు. పాచి పన్లకో పనిమనిషీ వున్నారు. కాలు కదిపితే కందిపోతుందేమో నన్నంత అపురూపంగా చూసుకుంటున్నారు సంపూర్ణని, అత్త మామలు. సంపూర్ణ ఒక్కగానొక్క ఆడపడుచు శైలజ నాలుగేళ్ళ క్రితమే అత్తవారింటికి వెళ్లిపోయింది. ఒక్క మరిదీ గుల్బర్గాలో మెడిసిన్ చదువుతున్నాడు. ఏ అంక్షలూ లేవు. ఏ లోటూ లేదు సంపూర్ణకి. పగలంతా సంపూర్ణతో బాగానే వుంటాడు సుదర్శనం. సినిమాలకీ షికార్లకీ తీసుకెళ్తాడు. కంటికి నచ్చిన చీరల్లా కొనుక్కొస్తాడు. సుదర్శనం కంపెనీకి వెళ్ళిపోయినా బుక్స్‌తో బాగానే కాలక్షేపం అవుతుంది సంపూర్ణకి సుదర్శనానికి మంచి లైబ్రరీ వుంది. అన్నీవున్నా సంపూర్ణ మనసులో వెలితి వెలితిగానే వుండిపోయింది.

రాత్రిపూట సుదర్శనం చదువుకుంటూ కూర్చోవటం, సంపూర్ణ ఆలోచనల్లోనే నిద్రలోకి జారిపోవటం, ఏ అర్థరాత్రికో సుదర్శనం మంచం రెండో చివర్న చేరి నిద్రపోవటం.... మార్పులేని కార్యక్రమంగా మారిపోయింది. అతను తనకెందుకని సన్నిహితంగా రాలేకపోతున్నాడో సంపూర్ణ కర్థం కావటం లేదు - పోనీ పెళ్లికి ముందే ఎవరికైనా మనసిచ్చాడా అంటే అతనే తనని కోరి పెళ్ళిచేసుకున్నాడు. ఇంక అనుమానించేందుకు ఆస్కారమేదీ?

సంపూర్ణకి చీకటి రాత్రులు వెన్నెల రాత్రులు అన్నీ ఒకే రకంగా గడిచిపోతున్నాయ్ చీకటిగా. ఎన్నాళ్ళిలా యాంత్రికంగా జీవితం గడపటం? పగలంతా సరదాగా వుండే సుదర్శనం రాత్రయ్యేసరికి ఎందుకంత ముభావంగా మారిపోతాడు? ఎవరితో చెప్పుకోవాలి తను? అసలేమని చెప్పాలి? తనలో తను సతమతమైపోసాగింది సంపూర్ణ.

పసిపాపల్ని చూస్తే సంపూర్ణకి తనకీ అలాంటి పాపాయి కావాలని మనసు కొట్టుకుపోయేది. కానీ అదీ జన్మలో సాధ్యం కాదేమో' అనుకునేది నీరసంగా. ఇంతవరకూ భర్త స్పర్శే ఎరుగని తను తల్లి కావాలంటే పురాణాల్లో మాదిరి ఏ మంత్రశక్తివల్లో సాధ్యం కావాలి. లేకుంటే ఏ దేవుడో ప్రత్యక్షమై భర్త మనసు మార్చేయాలి అనుకుని సంపూర్ణ నిట్టూర్చేది.

కాపురానికి వచ్చిన ఆర్నెల్ల తర్వాత సుదర్శనం వాళ్ళ కంపెనీ డైరెక్టర్‌గారి బర్త్‌డే పార్టీకి సంపూర్ణని వెంటపెట్టుకుని వెళ్ళేడు. కుంకుమపువ్వు రంగు పట్టుచీర! మాచింగ్ జాకెట్ వేసుకుంది సంపూర్ణ. రెండు వరసలున్న పొడవైన ముత్యాలదండ వేసుకుని, చెవులకి ముత్యాల జుంకీలు పెట్టుకుంది. పొడవైన జుట్టు వదులుగా అల్లుకుని సైడ్‌గా రెండు తెల్ల గులాబీలు పెట్టుకుంది. అప్పు సుదర్శనం పెలిశనే.

పార్టీలో అందరి కళ్ళూ సంపూర్ణమీదే వుండటం గమనించి గర్వంగా నవ్వుకున్నాడు సుదర్శనం. సంపూర్ణకి మాత్రం ఇలాంటి పార్టీలు అలవాటు లేకపోవటంతో బిడియంగా తలొంచుకుని కూర్చుంది. ఎవరో పిలవటంతో సుదర్శనం మరోవైపు వెళ్ళేడు. సంపూర్ణ ఒక్కతే కూల్‌డ్రింక్ 'సిప్' చేస్తూ కూర్చుంది. కొంచెం వెనకగా తమ గురించి

## (వి) చిత్ర విజ్ఞానం



ఐసాక్ అసిమోవ్ మహా రచయిత. ఇప్పుడాయన వయస్సు 52 సంవత్సరాలు. విజ్ఞాన గణితశాస్త్రాలకు సంబంధించిన విషయాలమీద 188 గ్రంధాలూ, వెయ్యికి పైచిలుకు వ్యాసాలూ రాశాడు. విజ్ఞాన రంగంలో పలువురు అడిగే ప్రతి సందేహానికి స్వయంగా సమాధానాలు రాసి పంపుతాడు. వారానికి 70 ఉత్తరాలకు పైబడిన వాటికి బదుళ్లు రాస్తాడు. అమెరికాలోకి ప్రముఖ ఖగోళ శాస్త్రజ్ఞుడు కారల్ సాగన్, "మన అఖండ విజ్ఞాన ప్రగతిని సామాన్య మానవుడికి అర్థమయ్యే తీరులో చెప్పే శక్తి ఒక్క అసిమోవ్‌కే వుంది" అని పేర్కొన్నాడు.

---

నెమ్మదిగా అనుకుంటున్న మాటలు సంపూర్ణ చెవులో పడి కుతూహలంగా వినసాగింది.

"సుదర్శనం భార్య బంగారు బొమ్మలా వుంది కదూ?"

ఒక కంఠం మెచ్చుకుంటోంది.

"ఎంత అందం వుండీ యేం ప్రయోజనం? అది అడవిన కాసిన వెన్నెల అయినపుడు" మరో గొంతు సానుభూతిగా అంది.

"అదేం?" మొదటిగొంతులో ఆశ్చర్యం.

"అంత అందమూ అనుభవించే సామర్ధ్యం సుదర్శనానికి లేదు. పాపమతను దాంపత్య జీవితానికి అనర్హుడు. అందుకనే పేదింటి పిల్లను చేసుకున్నాడు కావాలని" రెండవ గొంతు చెప్తోంది.

"నీకెలా తెలుసు?" మొదటి వ్యక్తి ఆసక్తిగా అడుగుతున్నాడు.

"సుదర్శనం నా దగ్గరే ట్రీట్‌మెంట్ తీసుకునేది. మెడిసిన్స్ వాడితే ఉపయోగముంటుందేమోనని అతని ఆశ?"

సంపూర్ణకి తర్వాత మాటలు విన్పించలేదు. మెదడు మొద్దుబారిపోయింది. తల తిరుగుతున్నట్లు, ఆకాశం కూలి తన నెత్తిమీదే పడిపోతున్నట్లు అన్పించింది. ఎంత మోసం? ఎంత వంచన? స్వాధీనం తప్పిపోతున్న మనసుని బలవంతాన అదుపులోకి తెచ్చుకుని నెమ్మదిగా లేచి ఎవరితోనూ చెప్పకుండా రిక్షా మీద ఇంటికి వచ్చేసింది సంపూర్ణ. ఇంటికొచ్చాక మేడమీద గదిలోకెళ్ళి మంచంమీద వాలిపోయి అంతవరకూ అదిమిపట్టిన దుఃఖానికి ఒక్కసారిగా కళ్ళెం వదిలేసింది సంపూర్ణ.

అరగంట తర్వాత క్రింద హాల్లో 'సంపూర్ణ వచ్చిందా?' అని ఆదుర్దాగా అడుగుతున్న సుదర్శనం గొంతు విని లేచి బాత్‌రూంలోకి వెళ్ళి ముఖం కడుక్కుని వచ్చింది సంపూర్ణ.

అయిదు నిముషాల తర్వాత పైకి వచ్చిన సుదర్శనానికి మామూలుగానే కన్పించింది సంపూర్ణ.

"చెప్పకుండా వచ్చేసావేం సంపూర్ణా?" సుదర్శనం ఆప్యాయంగా అడిగేడు.

"ఒంట్లో బాగోలేదు" ముభావంగా అనేసి మరోవైపు పడుకుంది సంపూర్ణ.

"పోనీలే. హాయిగా రెస్టు తీసుకో. చెప్ప

మినీ కథ

# చల్తే - చల్తే

ఆనంద్ భవన్‌లో కాఫీతాగి బయటకివచ్చాను.

"హలో సురేష్...."మారుతిరావు పిలుపుకు పక్కపొడి కొనుక్కొని, తింటూ, "ఈపాటికి విజయ వచ్చే వుంటుంది ఆఫీసునుండి" అని అనుకుంటూ కదలబోతున్న నేను ఆగి పోయాను.

"బొత్తిగా నల్లపూసవై పోయావ్...." అంటూ నవ్వి "మా చెల్లాయి కదలనీయ దేమిట్రా?" అన్నాడు.

నేను చిన్నగా నవ్వాను. పెళ్ళయిన కొత్తలో ప్రతివాడు ఎదుటివాడి ఈ ప్రశ్నకు చిరునవ్వు సమాధానంగా చెబుతాడేమో! కారణం.... నిజంగా ఆ వచ్చిన కొత్తావిడ, ఇంట్లోంచి నిజంగా కదలనీయకకాదు. మగవాడు చేసే ప్రతీదానికి పరోక్షంగా బాధ్యత వహిస్తున్నందుకు సంతోషంగా, ఎదుటవాడు ఆ కారణం తప్ప మరోటి ఊహించలేని తత్వానికి, వాళ్ళ ఆలోచనా పరిధి అంతకుమించి లేనందుకు జాలిగా....

నా నవ్వు గురించి వాడు అడిగేలోగానే దూరంగా స్కూటర్ వెనుక కూర్చుని, వెదు

---

కుండా వచ్చేసరికి కాస్త ఆదుర్దాపడ్డాను." సుదర్శనం గదిలోనుండి వెళ్ళిపోయేడు.

ఎంత నటన? కసిగా పళ్ళ కొరుక్కుంది పూర్ణ. ఈ నిజం తనతో చెప్పేస్తే అతని సొమ్మేంపోయింది? ఈరోజు పార్టీకి వెళ్ళబట్టి అగ్నిజ్వాలలాంటి ఆ నిజం తెలిసి తనని నిలువునా దహించివేస్తోంది. ఇంక తనే పాపాయి కోసమూ కలలు కనక్కరలేదు. ఏ మధురమైన రాత్రులకోసమూ ఎదురుచూడనక్కర్లేదు. తనను వరించింది 'అదృష్టం' కాదు. అదృష్టపు మేలిముసుగుతో వచ్చిన దురదృష్ట దేవత. తను అమాయకంగా తలుపులు తెరిచి ఆమె నాహ్వానించింది. అంతా కలిపి పద్దెనిమిదేళ్ళ వయసు తనకి. ఎలా గడపటం మిగిలిన జీవితమంతా మోడులాగా? గడ్డిపువ్వు సైతం తుమ్మెద ప్రేమకు నోచుకుంటుందే? తన బ్రతుకు అంతకన్నా హీనమైపోయిందేం? తనకి, షోకేస్‌లోని బొమ్మకి తేడా ఏముంది?

రోజులు గడుస్తున్నకొద్దీ సంపూర్ణలో అన్నింటిమీదా ఆసక్తి చచ్చిపోతోంది. తల దువ్వుకోవాలన్పించదు. చీర మార్చుకోవాలన్పించదు. ఓ విధమైన నిర్లిప్తత. ఏ మార్పూ లేని జీవితంమీద నానాటికీ విసుగు పుడుతోంది. కనీస మానవుడికి వుండే ఎంతో మామూలు కష్టసుఖాలకుకూడ నోచుకోనిది తన దేం బ్రతుకు? వెన్నెల రాత్రులు, మల్లెల ఘుమఘుమలు, పురిటి నొప్పులు, పాపాయి బోసి నవ్వులు—ఇవన్నీ తన కందనంత ఎత్తులో వున్నయ్. మరబొమ్మలా మారిపోతోంది సంపూర్ణ.

సంపూర్ణలో మార్పు సుదర్శనానికి అర్థమౌతూనే వుంది. కాని తనేం చెయ్యగలడు? సంపూర్ణలోని స్తబ్దతకి కూడ కారణం తెలుస్తూనే వుంది. ఇంటర్ పాసైన సంపూర్ణని బి. ఏ. కి కట్టమని ప్రోత్సహించేడు. మళ్ళీ కాలేజీలో చేరేందుకు సంపూర్ణ ఇష్టపడలేదు. ఇంటి దగ్గరే ప్రైవేట్‌గా కట్టింది. సుదర్శనం ట్యూషన్ పెట్టించేడు.

బి.ఏ.పాసై నాలుగేళ్ళ నుండీ ఖాళీగా తిరుగుతున్న రాఘవ సంతోషంగా ఒప్పుకున్నాడు సంపూర్ణకి ట్యూషన్ చెప్పేందుకు. రాఘవ అన్నయ్య నరసింహం సుదర్శనం కంపెనీలోనే పనిచేస్తున్నాడు. అతని ద్వారానే తెలిసినది సుదర్శనానికి రాఘవ గురించి. వెంటనే సంపూర్ణకి ట్యూషన్ చెప్పేందుకు ఒప్పించేడు రాఘవని.

రోజూ ఇంటికి వచ్చి సంపూర్ణకి పాఠాలు చెప్పటం ప్రారంభించేడు రాఘవ.

* * *

రాఘవ నలుపైనా ఎత్తుగా, బలంగా ఆకర్ష

తున్న రమేష్ స్కూటర్‌ను ఆపించి, ఆ స్కూటర్‌వాలా కేదో చెప్పి మా వైపు రావడంతో, మా సంభాషణ మరో దారి పట్టింది.

సాహిత్యం అన్నా, సభలన్నా, చర్చలన్నా మాకు కాలం తెలీకుండా పరుగెత్తుతుంది. ఇప్పుడు అంతే అయింది.

దాదాపు ఆనంద్ భవన్‌నుండి స్టేషన్ చేరుకుని అలా ఎంతసేపు హస్కులో పడిపోయామో కాని, గడియారం ఏడుగంటలు చూపెట్టటంతో—

"నే వెళ్తారా....ఏడు దాటింది. మీ చెల్లాయి ఎదురుచూస్తుంటుంది" అన్నాను. విజయ పేరు వినగానే—

మారుతిరావు, కొరడా దెబ్బ తిన్నవాడిలా "అమ్మోయ్"అంటూ పొలికేక పెట్టి, "షాపింగ్ కని నేను మీ చెల్లాయి వచ్చాంరా! హోటల్‌లో టిఫెన్‌చేసి బిల్లు చెల్లించాలని నేను ముందుగా లేచాను. ఆమె చేతులు కడుక్కుని వెనకే వస్తుందని నిలబడ్డ నేను. నువ్వు కనిపించే సరికి.... అంతే.... మాటల్లో పడి....మీతో.... తను ఒక్కతి....బాప్‌రే...." అంటూ పదడుగులు పరుగులాంటి నడకతో వేసి, ఆటోను కేకేసాడు మారుతిరావు.

రచన:

దేవరకొండ (ఆలేటి) నాగమణి

---

ణీయంగానే వుంటాడు చూసేందుకు. బి. ఏ. మామూలుగా పాసయ్యేడు. అతనికి చదువులో కన్నా మిగిలిన విషయాల్లో ఆసక్తి, తెలివి తేటలూ ఎక్కువ. అందమూ; ఐశ్వర్యమూ, చక్కని భర్తనీ కలిగివున్న సంపూర్ణ ఎందుకంత ఉదాసీనంగా వుంటుందో రాఘవకి అర్థం కాలేదు. మొత్తానికి సంపూర్ణ సంసార జీవితంలో ఏదో 'మిస్టరీ' వుందని మాత్రం గ్రహించ గలిగేడు.

మొదట చదువుకన్నా సంపూర్ణలో చైతన్యం కలిగించటం ముఖ్యంగా కన్పించింది రాఘవకి. పాఠాలు పావు గంట, కబుర్లు గంటన్నర చెప్పటం ప్రారంభించేడు. రాఘవ జోక్స్‌కి నవ్వకుండా వుండటం సంపూర్ణకి సాధ్యమయ్యేది కాదు. పుస్తకాలందించే టప్పుడు యధాలాపంగా తగిలే రాఘవ చేతులు, టేబుల్ క్రిందగా పొరపాటున అన్నట్లు తాకే రాఘవ పాదాలు సంపూర్ణలో తెలియని వూహల్ని తట్టి లేపుతుండేవి. తనకి తెలియకుండానే రాఘవ పట్ల ఆకర్షింప బడసాగింది సంపూర్ణ మనసు.

రోజూ సాయంత్రం ట్యూషన్ టైమ్‌కి చక్కగా ముస్తాబై రాఘవ కోసం ఎదురు చూస్తుండేది సంపూర్ణ. ఆమెలో ఈ మార్పుని తేలిగ్గానే అర్థం చేసుకున్నాడు రాఘవ.

ఓ రోజు సాయంత్రం సుదర్శనం కంపెనీ పనిమీద ప్రక్కవూరు వెళ్లేడు. సంపూర్ణ అత్త మామలు ఎవరో స్వామివారి ఉపన్యాసాలు వినేందుకు వెళ్ళేరు. పనివాళ్ళెవరూ పిలవందే పైకిరారు. ఆ సమయాన్ని చక్కగా వినియోగించుకున్నాడు రాఘవ. ఎదురు తిరుగుతున్న సంపూర్ణ మనసుని నిద్రలేచిన వయసు జోకొట్టేసింది. ఎక్కువ ప్రతిఘటించకుండానే లొంగిపోయింది సంపూర్ణ.

రాఘవ వెళ్ళిపోయాక సంపూర్ణ చాలా బాధపడింది—తను చేసిన పనికి కాదు, తను ఇంతకాలం ఎంత అమూల్యమైన అనుభవాల్ని పోగొట్టుకుందో తల్చుకుని. సృష్టిలో ఇంత మాధుర్యాన్ని నింపికూడ తనకి అందనివ్వని భగవంతుడిని తిట్టుకుంది మొదటిసారిగా. తను చేసింది తప్పనిపించలేదు సంపూర్ణకి. సుదర్శనంనుండి తాను పొందలేనిదాన్ని రాఘవ నుండి పొందుతోంది. తప్పేముంది? అనుకుంది సంపూర్ణ.

ఆ తర్వాత తిరిగి రాఘవతో ఏకాంతం లభించలేదు సంపూర్ణకి. మళ్ళీ అనుభవం కోసం తహతహలాడ సాగింది ఆమె మనసు. మనిషి రక్తం రుచి మరిగిన పులిలా వుంది, సంపూర్ణ స్థితి. ఎంతెంత తపస్సులు చేసినా మహర్షులు సైతం ఆడది కనపడితే ఎందుకు లొంగిపోయేవారో ఇప్పుడర్థమౌతోంది సంపూ

ర్ణకి. అసలు రుచంటూ తెలీకపోతే ఏ బాధా వుండదు కాని ఒకసారి చవిచూసాక ఆ అనుభవాన్ని ఎలా మర్చిపోవటం? సంపూర్ణ సతమతమై పోసాగింది.

సంపూర్ణ తహతహ రాఘవ గమనిస్తూనే వున్నాడు. రోజూ ఏకాంతం దొరికేట్లయితే సంపూర్ణ తనకోసం ఇంతగా ఆరాటపడేది కాదు. వియోగం విరహాన్ని పెంచుతోంది. బంగారు పిచ్చుకలాంటి సంపూర్ణ తనకింత తేలిగ్గా దొరకటం రాఘవకి చాలా సంతోషం కలిగించింది. దాంపత్య జీవితంలో భర్తవల్ల సంపూర్ణ సంతృప్తి పొందలేక పోతోందనుకున్నాడు రాఘవ. కాని సంపూర్ణ అసలు అనాఘ్రాతపుష్ప మన్న విషయం వూహించలేకపోయేడతను.

సంపూర్ణ ఒంటిమీద బోలెడు నగలున్నాయ్. సంపూర్ణని తనతో తీసుకునిపోతే? ఆ నగలన్నీ కరిగేలోగా తనకి ఉద్యోగం రాకపోతుందా? తను రమ్మంటే సముద్రంలోకైనా కళ్లుమూసుకుని వచ్చేసేలావుంది సంపూర్ణ. రాఘవ బుర్ర చురుగ్గా పనిచెయ్య సాగింది.

రాఘవ నమ్మకం నిజమే అయింది. అడగ్గానే కళ్ళు మూసుకుని ఒప్పుకుంది సంపూర్ణ. సంపూర్ణకు క్షణంలో తల్లీ, తండ్రి, అత్త మామలు, సుదర్శనం—వారి ప్రేమ. తన అంతస్థు ఐశ్వర్యం — ఇవేమీ గుర్తుకు రాలేదు. ఒక్క రాఘవే కన్పించేడు లోకమంతా. అతనితో తను పంచుకోబోయే స్వర్గంలాంటి భవిష్యత్తుమీదే వుంది చూపంతా. అది ప్రేమా? ఏమో? సంపూర్ణకే తెలీదు.

అర్ధరాత్రివేళ సుదర్శనానికి మెలకువ రాకుండా నెమ్మదిగా లేచి సూట్‌కేస్ తెరచి తను సర్దినవన్నీ సరిగా వున్నయ్యో లేదో చూసుకుని తాళంవేసి ఇటు తిరిగిచూస్తూనే స్తంభించిపోయింది సంపూర్ణ. అడుగుపడలేదు.

సుదర్శనం కుర్చీలో కూర్చుని సిగరెట్ త్రాగుతున్నాడు.

"నీకు కావల్సినవి ఇంకేమైనా వుంటే తీసుకో సంపూర్ణా?" అతని మాటల్లో కోపం లేదు.

సంపూర్ణ పట్టుబడిన దొంగలా తలవంచుకుంది. సుదర్శనంలో ఆ ఒక్క లోపమూ తప్ప మరేమీ లేదు. కాని ఎన్ని వున్నా ఏం లాభం? అసలు స్త్రీ కోరుకునేది లేనపుడు? తనేమైనా యోగినా-కోరికల్ని చంపుకునేందుకు? రక్తమాంసాలున్న మనిషి. ఉప్పూ కారం తినే శరీరం. తనకేం ఖర్మ-జీవచ్ఛవంలా పడివుండటానికి? సంపూర్ణకి ధైర్యం వచ్చింది.


"నాకు తెలుసు సంపూర్ణా, ఇలాంటి రోజు ఒకటి వస్తుందని. కాని ఇంత త్వరగా వస్తుందనుకోలేదు, అంతే. నీ క్రొత్తజీవితం సుఖంగా సాగాలని కోరుకుంటున్నాను" సుదర్శనమే అన్నాడు. అతడి గొంతులో ఆవేదన తొంగి చూసింది.

సంపూర్ణ అలానే నిలబడింది బొమ్మలా.

"ఒక్కమాటిస్తున్నాను సంపూర్ణా. మరో స్త్రీకి నీలా వెళ్ళిపోయే పరిస్థితి రానివ్వను. నా జీవితంలో నువ్వే మొదటిదానివి, ఆఖరిదానివీ కూడ. పరువుకోసమని, నాకూ ఓ భార్య వుందని నలుగురిలో చెప్పుకోవటం కోసమని నీ మెడలో తాళికట్టేను. కాని తర్వాత తెలిసి వచ్చింది నాకు-నేను చేసిందెంత పొరపాటు పనో. హృదయముంటే నన్ను క్షమించు" సుదర్శనం పశ్చాత్తాపంతో అన్నాడు.

సంపూర్ణకి అదంతా మంచితనం అనిపించలేదు. చేతగానితనం క్రింద కనిపించింది. కొంచెం జాలి కలిగింది అతనిమీద. మరొకరైతే చేతిలో సూట్‌కేస్ లాక్కుని, ఆ చెంపా ఈ చెంపా వాయించి, కాళ్ళు చేతులు కట్టేసి ఓ మూల పారేసేవారు. ఏమో మరొకరైతే అసలిలా చెయ్యవలసిన అవసరమే వచ్చేదే కాదేమో? అయినా ఏ ధైర్యంతో సుదర్శనం తన నాపగలడు?తను ఎందుకని వెళ్లిపోతోందో అతడికి తెలియకపోతే గదా.

"మీ ఔదార్యానికి నా కృతజ్ఞతలు! దీనికి ప్రతిగా నేను మీకేం చెయ్యగలను? ఒక్క హామీ యివ్వగలను. ఎలాంటి పరిస్థితుల్లోను మీ రహస్యం నానుండిబయటకు పోనివ్వను. "ఏ పరువు కోసమని మీరీ పెళ్ళి చేసు



కున్నారో ఆ పరువుని నా వెంటపెట్టుకుని పోతున్నాను. క్షమించండి' తలొంచుకుని ఎలానో ఈ నాలుగు మాటలూ అనేసింది సంపూర్ణ.

"నీకు భవిష్యత్తులో నా వల్ల ఏ సహాయం అవసరమైనానిస్సంకోచంగా అడుగుసంపూర్ణా. నాకు చేతనైనంతవరకూ చేస్తాను" సుదర్శనం లేచి బీరువాలోనుండి డబ్బుతీసి సంపూర్ణ పర్స్‌లో వుంచేడు.

మరొక్క నిముషమాగితే ఆ మంచితనం ముందు తను లొంగిపోతానేమో నని భయం వేసింది సంపూర్ణకి. కృతజ్ఞతా పూర్వకంగా అతని వైపుచూసి బయటకు నడిచింది సంపూర్ణ.

సంపూర్ణ ఇల్లుదాటింది. సుదర్శనం జీవితం నుండి, ఆ ఇంటినుండి శాశ్వతంగా నిష్క్రమించింది. స్టేషన్‌లో రాఘవ తనకోసమే ఎదురుచూస్తుండటం కన్పించి పొంగిపోయింది. సంపూర్ణ కళ్ళలో కోటికాంతులు విరిసేయి. అతనితో తను కోరుకున్న క్రొత్త జీవితం కోసం, కొత్త మనసుతో, క్రొత్త కోర్కెల్తో నమ్మకంతో ధైర్యంతో రాఘవ చేయందుకుని రైలెక్కింది సంపూర్ణ.

* * *

రాఘవ, సంపూర్ణల జీవితం సాదాగా ప్రారంభమైంది. మామూలు జీవితం రాఘవకి అలవాటే. నిజం చెప్పాలంటే పూర్వం కన్నా అతనికి ఇప్పుడే బాగుంది. సంపూర్ణ తెచ్చిన డబ్బు చేతినిండావుంది. ఇంకా నగలున్నాయ్. సంపూర్ణకి కూడ ఈ జీవితం హాయిగానేవుంది. ఐశ్వర్యం లేకపోయినా పుట్టింట్లోను అదే మోస్తరు జీవితం గడిపింది తను. మధ్యలో వచ్చిన ఐశ్వర్యం కలలా కరిగిపోయింది. కాదు తను చెరిపేసుకుంది.

రెండు నెలలు సుఖంగా గడిచిపోయాయి. డబ్బు అయిపో వస్తున్నా నగలు ధైర్యాన్నిస్తున్నాయ్. రాఘవ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూనే వున్నాడు. కనీసం సెకండ్ క్లాస్ అయినా లేని బి. ఏ. డిగ్రీకి ఉద్యోగం ఎవరిస్తారు? ఆర్థిక సమస్యకన్నా ముందు సంపూర్ణకి మరొక క్రొత్త సమస్య వచ్చిపడింది.

రాఘవ ధోరణి వింతగా మారింది. పడక చేరిన సంపూర్ణని ప్రశ్నల్తో వేధించేవాడు, పడకమీద సుదర్శనం ఎలా ప్రవర్తించేవాడు? మొరటుగానా? లేక సున్నితంగానా? ఎక్కడెక్కడ ముట్టుకునేవాడు? ఎలా ముట్టుకునేవాడు? ఏం చేసేవాడు? సంపూర్ణ గుండెల

మీద చేతులువేసి నొక్కుతూ 'ఇక్కడ సుదర్శనం చేతులు వేస్తే నీకేమనిపించేది? ఇప్పుడే మన్నిస్తుంది' అని అడుగుతూ సమాధానం కోసం రాఘవ బలవంతం చేస్తుంటే సంపూర్ణకి ప్రాణం చచ్చిపోతున్నట్లు అన్పించేది.

అవన్నీ సుదర్శనం చేస్తే తనిలా రావల్సిన అవసరం ఏముంది? మగవాడన్న అర్హత తప్పితే రాఘవ ఎందులోనూ సుదర్శనంతో సరిపోడు. నక్కకి నాగలోకానికి వున్నంత తేడావుంది. నిజం చెప్పేద్దామంటే వచ్చేస్తూ తను సుదర్శనానికిచ్చిన మాట గుర్తుకొచ్చి మౌనం వహించేది సంపూర్ణ. అసలే అతడిని గురించి హేళనగా మాట్లాడే రాఘవ మరింత చులకనగా మాట్లాడడూ సుదర్శనం గురించి అసలు విషయం చెప్తే?

సంపూర్ణ మౌనం రాఘవకి కోపం తెప్పించేది. ఆ కోపాన్ని మరోరకంగా చూపించేవాడు. సంపూర్ణ బుగ్గలు రక్తం వచ్చేలా కొరికేవాడు. ఈ హింసాత్మకమైన శృంగారం భరించలేక సంపూర్ణ విలవిలలాడిపోయేది. చీకటి పడుతుందంటేనే సంపూర్ణకి గుండెలో రైళ్లు పరుగెత్తేవి.

కాలం గడిచి పోతూనేవుంది. రాఘవ ఉద్యోగాలకోసం తిరుగుతూనేవున్నాడు, నగలు ఒక్కటొకటే కరిగిపోతూనే వున్నాయ్. సంపూర్ణ రాఘవ పశుత్వాన్ని భరిస్తూనేవుంది. ఇప్పుడిప్పుడే సంపూర్ణకి సుదర్శనం, తల్లీ తండ్రీ, అత్తమామలు—అందరూ గుర్తుకొస్తున్నారు. తన సుఖంకోసం వారికిచేసిన ద్రోహం, శాశ్వతంగా ఆ కుటుంబాలుమీద పడిన 'మచ్చ' గుర్తుకొస్తున్నాయ్. మనసు మధనపడుతోంది.

రాఘవకి సంపూర్ణమీద మోజు తగ్గిపోతోంది. మనసు క్రొత్త రుచుల్ని వెతుకుతోంది. చేతిలో డబ్బుంది. ఫ్రెండ్స్ దొరికేరు. త్రాగటం, 'తిరగటం' అలవాటైంది. అతని బయటి తిరుగుళ్లు సంపూర్ణ ప్రాణానికి కాస్తంత తెరిపినిచ్చేయి. అప్పుడప్పుడూ త్రాగొచ్చి తన్నటం మొదలైంది.

మరో నాలుగు నెలలకి సంపూర్ణ మెడలో పసుపుతాడు మాత్రం మిగిలింది. చేతిలో డబ్బు లేక రాఘవకి 'మందు' దొరకటంలేదు. పిచ్చెక్కినట్లు వూరంతా తిరుగుతున్నాడు. రాఘవ 'మందు' గురించి దిగులుపడుతుంటే, సంపూర్ణ భవిష్యత్తు గురించి దిగులు పడుతోంది.

సంపూర్ణ కిప్పుడు తరచు 'సుదర్శనం' గుర్తుకొస్తున్నాడు. పాపం నిజం తనతో చెప్పలేక తనలో తను అతనెంత బాధపడ్డాడో? అన్పిస్తుందిప్పుడు ఆలోచిస్తుంటే. అతను మాత్రం మనిషి కాడూ? అతనికి మాత్రం అందరిలా వుండాలని వుండదూ? కోరికల్ని తీర్చుకునే శక్తిలేక అతనెంత నలిగిపోయేవాడో? సానుభూతిగా అనుకుంటుంది సంపూర్ణ, అతని గురించి.

ఏది ఏమైనా సంవత్సరన్నర తర్వాత తను రాఘవతో రావటం గొర్రె కసాయివాడిని నమ్మటం వంటిదేనని అర్థమైంది సంపూర్ణకి. కాని అప్పటికే చాలాదూరం వచ్చేసింది తను. చావో బ్రతుకో ముందుకి వెళ్లి తేల్చుకోవాలి తప్ప తిరిగి వెనక్కి వెళ్లే అవకాశంలేదు.

ఇలాంటి పరిస్థితిలోనే రాఘవ పంపిన వ్యక్తి సంపూర్ణ కోసం వచ్చేడు.

* * *

తలుపుమీద 'ఫెడీ'ల్మని తన్నిన చప్పుడు విని సంపూర్ణ ఉలిక్కి పడింది. గతం చెదిరిపోయి వర్తమానం 'భూతం'లా కనపడింది కళ్ళ ముందు. రాఘవ వచ్చేసాడు. బాగా డోసులో వుండి వుంటాడు. సంపూర్ణ వణికిపోయింది. మరో తన్నుకి తలుపులు విరిగిపోయేట్లున్నయ్.

సంపూర్ణ వెళ్లి తలుపు తీసింది. రాఘవ తూలుతుంటూ లోపలికి వచ్చేడు. తలుపులు గడియవేసేడు. కళ్ళు ఎర్రగా నిప్పుముద్దల్లా భయంకరంగా వున్నయ్. సింహానికి చిక్కిన లేడిలా గజగజలాడుతూ నిలబడిపోయింది సంపూర్ణ.

"ఏమే పెద్ద పతివ్రతలా కబుర్లు చెప్పావట?" రాఘవ గొంతు ఉరిమినట్లు విన్పించింది.

"పిల్లాడికి ఒంట్లో బాగోలేదని సీత ఉత్తరం రాసింది. చేతిలో డబ్బుల్లేక ఒక్క రాత్రికి

వందిస్తానన్నాడు కదాని నీ దగ్గరకు పంపితే ఇద్దరి దగ్గర పడుకున్న నీకు మూడోవాడి దగ్గర పడుకోవటం తప్పయిందా? కట్టుకున్న మొగుడ్ని వదిలేసొచ్చిన నువ్వు నీతికబుర్లు చెప్తావా?" రాఘవ వెటకారంగా అన్నాడు.

సంపూర్ణ తెల్లబోయి చూసింది. సీతెవరు? పిల్లాడేమిటి? రాఘవ ఏవి మాట్లాడుతున్నాడో అర్థం కాలేదు.

"సీత ఎవరు?" గొంతు పెగల్చుకుని అడిగింది.

"సీత నీకు తెలీదు కదూ? నా భార్య. నా కొడుకు తల్లి" రాఘవ తాపీగా చెప్పేడు.

"మీకు పెళ్ళయిందా?" నిర్ఘాంతపోతూ అడిగింది సంపూర్ణ.

"ఆహా. అయికూడ అయిదేళ్ళయింది. తొలి చూపులోనే నిన్ను వలచాను. నువ్వే నా పెళ్ళానివనుకుంటున్నావా?" రాఘవ ఎగతాళిగా నవ్వేడు.

సంపూర్ణకి ఒళ్ళు మండిపోయింది, ఎంత మోసం? ఎంత దగా? మాటమాత్రం తనతో చెప్పలేదింతవరకూ. భార్యా, కొడుకు వుండగా తననిలా తీసుకురావటంలో అతని ఉద్దేశ్య మేమిటి? ఇంతకాలం భార్యా భర్తల మధ్యన ఉత్తరాలు నడుస్తూనే వున్నయ్యన్నమాట. సంవత్సరంన్నరకే రెండువేలు డబ్బూ, పది వేల రూపాయల బంగారమూ హరించుకు పోవటంలో గల అంతరార్థం ఇప్పుడర్థమౌతోంది సంపూర్ణకి. సగంపైనే భార్యకి పంపించి వుంటాడు తేలిగ్గా. పైగా అతని కొడుకు వైద్యానికని తను ఒళ్ళమ్ముకోవాలా? ఎంత దారుణం? సంపూర్ణకి తననెవరో నిప్పుల్లోపెట్టి కాలుస్తున్నట్లు వుంది. అసహ్యంగా చూసింది రాఘవ వైపు.

రాఘవ అదేమీ గమనించటంలేదు. ఎంపొగరు దీనికీ ఏం చూసుకుని నీలుగుడుత మార్కెట్‌లో పెడితో తేలిగ్గా వేలకివేలు? సంపాదిస్తుందనుకున్నాడు తను. మొదట్లోనే ఇదిలా మొండి కెత్తితే ముందు ముందు తన



కలలు ఫలించేదెలా?

రాఘవ చేతిలో బెల్టు సంపూర్ణ శరీరం మీద ఛెళ్ళున మ్రోగింది. సంపూర్ణ కెవ్వుమంది. బాధతో లుంగ చుట్టుకు పోయింది. దెబ్బమీద దెబ్బ అలా పడుతూనే వుంది. తెల్లని శరీరంమీద ఎర్రని వాతలు తేలి రక్తం చిమ్ముతోంది అక్కడక్కడా. సంపూర్ణ తెలివి తప్పి పోయింది. రాఘవ బెల్టు అవతలికి విసిరి "దెబ్బతో లంజముండకి రోగం కుదరాలి" అనుకున్నాడు నేలమీద చాప చుట్టలా పడివున్న సంపూర్ణ వైపు కోపంగా చూసి "ఇది వింటుందో? దీని బాబు వింటాడో? తేలాలి" అనుకుంటూ వెళ్ళి మంచంమీదపడి హాయిగా నిద్రపోయేడు రాఘవ.

* * *

అర్ధరాత్రివేళ తెలివి వచ్చింది సంపూర్ణకి. మరలోపెట్టి త్రిప్పినట్లు ఒళ్ళంతా పచ్చిపుండులా వుంది. పుట్టి బుద్దెరిగినాక ఇన్ని దెబ్బలు ఏనాడూ తిని వుండలేదు తను. అన్నిటికన్నా బాధగావుంది. సుందరమైన జీవన కలశం తన చెయ్యి జారి ముక్కచెక్కలైందన్న విషయం. అదే సంపూర్ణకి రెట్టింపు బాధని కలిగిస్తోంది. ఇంక తన పతనం ఎంతో దూరంలోలేదు.

మొదటి జారుడు మెట్టుమీద నిలబడివుంది తను. రాఘవ తనని చెయ్యిపట్టుకుని క్రిందికి లాగేస్తున్నాడు. అలా జారిజారి ఏ అగాథంలోనో పడిపోతుంది తను. కుక్కలు చింపిన విస్తరై పోతుంది బ్రతుకు. రాఘవకి తగిన బుద్ధిచెప్పాలి. కసితో, అసహ్యంతో, పగతో మండిపోతోంది సంపూర్ణ మనసు. ఎక్కడలేని తెగువా వచ్చేసింది. నెమ్మదిగా లేచి కూజాలో నీళ్ళు గ్లాసులోకి వంపుకుని గటగటా త్రాగేసింది.

లైటు వెలుగుతూనేవుంది. రాఘవ మంచం మీదపడి దున్నపోతులా నిద్రపోతున్నాడు, గురకలు పెడుతూ. సంపూర్ణ ఓ నిముషం ఆలోచించి బట్టలారేసుకునే వైర్లు వూడదీసుకు వచ్చి రాఘవ కాళ్ళు, చేతులు మంచానికి బిగించి కట్టేసింది. మరో త్రాడు సంపాదించి పొట్టమీదనుండి లాగి మంచం అడుగున కట్టింది రాఘవ అటూ ఇటూ కదిలేందుకు వీల్లేకుండా. అంత చేస్తున్నా రాఘవ నిద్ర పోతూనే వున్నాడు మత్తుగా.

సంపూర్ణ ఓ మూలపడేసివున్న బెల్టు తీసుకుంది చేతిలోకి. కసికొద్దీ ఛెళ్ళున బాదింది రాఘవ కాళ్ళమీద. రాఘవ తటుక్కున కళ్ళు తెరిచేడు. మొదట నిద్రమత్తులో అతడికేమీ అర్థం కాలేదు. కళ్ళు నులుముకోబోయేడు. చేతులు కదల్లేదు, మరోదెబ్బ తొడలమీద పడటంతో రాఘవమత్తు వదిలిపోయింది. జరుగుతున్నదేమిటో బుర్ర కెక్కసాగింది.

ఎదురుగా సంపూర్ణ రేగిన జుట్టుతో, కమిలి వాచిపోయిన ముఖంతో, మండుతున్న కళ్ళతో, ఆవేశంతో ఎగిరెగిరి పడుతున్న గుండెల్తో చేతిలో బెల్టుతో 'మహంకాళి'లా నిలబడివుంది.

రాఘవ కదలబోయేడు కాని కాళ్ళకి చేతులకీ వైర్లు ఒరుసుకుని మంటపుట్టేయి తప్ప ఫలితం కన్పించలేదు. అప్పటివరకూ మెలకువ రాని తన మొద్దు నిద్రని తిట్టుకున్నాడు మనసులోనే. అశక్తుడైపోయేడు. అతడి గుండెలు భయంతో కొట్టుకున్నాయి, సంపూర్ణ వాలకం చూస్తే తన ప్రాణం తీసేలా వుంది. ఛఛ. ఎంత అవమానం ఆడదాని చేతిలో తన్నులు తినటం? దీనంగా, భయంగాచూసేడు సంపూర్ణవైపు. అరవటానికి అభిమానం అడ్డొస్తోంది.

సంపూర్ణ కరిగిపోలేదు. జాలి, దయ తుడిచిపెట్టుకుపోయినయ్ సంపూర్ణలో. పిల్లినైనా గదిలోపెట్టికొడితే ఎదురు తిరిగి గోళ్ళతో రక్కేస్తుంది. అలానే వుంది సంపూర్ణ పరిస్థితి. దెబ్బతిన్న ఆడ పులిలా శివమెత్తిపోతోంది. నమ్మి సర్వమూ అర్పించినందుకు రాఘవ తనను తలపెట్టిన అన్యాయానికి సంపూర్ణకి పిచ్చెక్కి పోతోంది. కసికొద్దీ ఎడాపెడా బాదసాగింది బెల్టుతో. దెబ్బ ఎక్కడ పడుతోందీ చూడటంలేదు. 'కసి' ఒక్కటే సంపూర్ణలో వుంది. 'ప్రతీకార' మొక్కటే సంపూర్ణకు తెలుస్తోంది. రాఘవ తలపెట్టిన 'దారుణ'మే సంపూర్ణ మనసును కాస్తోంది. ప్రేమ, అభి

మానం ఇవేమీ గుర్తుకు రావటంలేదా క్షణంలో.

కొట్టి కొట్టి సంపూర్ణ చేతులు నొప్పి పుట్టేయి, తను తిన్న దెబ్బలకి రెట్టింపు వడ్డించేక గాని తృప్తికలగలేదు సంపూర్ణకి. బెల్టు దూరంగా విసిరేసింది రొప్పుతూ. మంచం మీద ఒళ్ళంతా వాతల్తో, చారలుకట్టిన రక్తంతో తెలివి లేకుండా పడివున్నాడు రాఘవ.

సంపూర్ణ గ్లాస్‌తో నీళ్లుతెచ్చి అతడి ముఖాన చిలకరించింది. రాఘవ కళ్ళుతెరిచేడు. ఒళ్ళంతా మండిపోతోంది దెబ్బలకి. సంపూర్ణ కూడ అలాగే తను కొట్టిన దెబ్బలకి బాధపడివుంటుందన్న వూహరాలేదతడికి. ఒక్క ఉదుటున లేచి సంపూర్ణని గొంతు పిసికి చంపెయ్యాలన్నంత ఆవేశం వచ్చింది. కాని శరీరం అందుకు సహకరించలేదు. మరో పదిరోజుల వరకూ తానీ దెబ్బలనుండి కోలుకోలేనన్పించింది రాఘవకి. సంపూర్ణ కంత శక్తి ఎక్కడి నుండి వచ్చిందో అర్థం గాలేదు. "ఓపికరాగానే దీని రక్తం తాగాలి" కసిగా మనసులోనే పళ్ళు నూరుకున్నాడు రాఘవ.

అతని కళ్ళలోని కోపం బాధ! అసహాయత్ని చూసి సంపూర్ణ నిరసనగా నవ్వింది. పెద్దగా నవ్వింది. తెరలు తెరలుగా నవ్వింది. పిచ్చి పట్టినట్లు కడుపు చేత్తో పట్టుకుని మరీ నవ్వింది. ఆ నవ్వులో కసివుంది. అసహ్యం వుంది. ద్వేషంవుంది. రాఘవ తెల్లబోయి చూసేడు ఆమె నవ్వుతుంటే. దీనికి పిచ్చి పట్టిందనుకున్నాడు కూడ భయంగా.

"ఆడది తల్చుకుంటే ఏదైనా చెయ్యగలదు. నీలాంటి పశువులకు ఎలాగైనా బుద్ధి చెప్ప గలదు. నీ కొడుక్కి రోగంవస్తే నేను ఒళ్ళమ్ముకోవాలా? రాస్కెల్ నమ్మించి తీసుకొచ్చి అంగట్లోపెట్టి అమ్మాలని చూస్తావా? నీపెళ్ళాన్ని తీసుకొచ్చి అమ్ముకోలేకపోయావా? పరాయి ఆడదంటే అంత తేలికా నీకు?

ఆడదానిలో ఎంత మంచి వుంటుందో అంత చెడుకూడ వుంటుంది. ప్రాణాలు పొయ్యటమే కాదు అవసరమైతే ప్రాణాలు తియ్యగలదు కూడ. జీవితంలో మరెన్నడూ పరాయి ఆడదాని జోలికి పోకు. పోషించలేకపోతే నువ్వు నీ పెళ్ళాం బిడ్డలూ ఏ గంగలోనో దూకిచావండి అంతే కాని ఆడవాళ్ళతో ఆటలాడుకోకు."

సంపూర్ణ నిప్పులు కురిపించింది.

రాఘవ జవాబివ్వలేదు. మనసు అవమానంతో మండిపోతుంటే, శరీరం దెబ్బలకి మండిపోతోంది. కోరల్తీసిన పాములా వున్నాడతను. సంపూర్ణ తిట్టితిట్టి ఆవేశం పట్టలేక 'ధూ' అని వూసింది రాఘవ ముఖాన.

తర్వాత నాలుగు చీరలు చేతి సంచిలో కుక్కుకుని, ఇన్నాళ్లు రాఘవకి కనపడకుండా దాచిన ఉంగరం తీసుకుని, రాఘవకి చేతికట్లు మాత్రం వూడదీసి బయటికి నడిచింది సంపూర్ణ. రోడ్డున పడి నడవసాగింది. చల్లగాలి తగిలి గాయాలు బాధ పెడుతున్నా సంపూర్ణకెంతో హాయిగా వుంది. మనసంతా ప్రశాంతంగావుంది.

అలా ఎంత దూరం నడవాలో, గమ్యం ఏమిటో సంపూర్ణకి తెలియదు. ఎప్పుడో, ఎక్కడో ఓసారిచూసిన 'అనాధస్త్రీల' సంక్షేమ సంఘం' అన్నబోర్డు ఒక్కటే గుర్తుకొస్తోంది సంపూర్ణకి. కడుపులో పెరగబోతున్న బిడ్డను తల్చుకుని ధైర్యంగా, నిబ్బరంగా ఆత్మవిశ్వాసంతో అడుగులేస్తోంది సంపూర్ణ. □

---

* క్షణం తీరిక దొరకని వారికి కూడా, తాము క్షణం తీరికలేని పనిలో వున్నామన్న విషయాన్ని వివరించేందుకు మాత్రం సమయం చిక్కుతుంది గమనించారా? —బి. టి.
* మనదగ్గర సలహా కొచ్చే వారందరూ బుద్ధిమంతులే నన్పిస్తుంది మనకు. —జాక్ హెర్బర్ట్.
* జీతాలిచ్చేది యజమానికాదు. యజమాని డబ్బు వ్యవహారాలు చూసే వ్యక్తి మాత్రమే. నిజానికి జీతాలిచ్చేది ఉత్పత్తి. —హెన్రీ ఫోర్డ్.
* సిగిరెట్లు కాల్చే అలవాటు మానుకోవడం రెండు అంచెలలో జరుగుతుంది. మొదట తన సిగరెట్లు కాల్చడం మానేస్తారు. తర్వాత ఇతరుల సిగరెట్లు కాల్చడం మానుకొంటారు. —మిక్కీ పోర్టర్.
* సాధించాలనుకొనే గొప్పకార్యాలకన్న,సాధించగలిగిన చిన్నపనులేమిన్న.—పీటర్ మారల్